# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 05- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 38 | పేజీలు 08 | వెల : 6/-


# టైమ్స్ ఆఫ్ వార్త ఎఫెక్ట్

- పడకేసిన పారిశుద్ధ్యం వార్తకు స్పందన
- సమస్యను పరిష్కరించిన జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య
- కృతజ్ఞతలు తెలియజేసిన శుభోదయ కాలనీ వాసులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ జోన్ హయత్ నగర్ సర్కిల్ 3 పరిధిలోని కుంట్లూరు రోడ్డు శుభోదయ కాలనీలో గత కొద్ది రోజులుగా చెత్త పేరుకుపోయి ఈగలు దోమలకు ఆవాసంగా మారి గుట్టలను తలపిస్తుండడంతో, చెత్త కుప్పల ద్వారా దోమలు వ్యాప్తి చెంది అంటు వ్యాధులు ప్రబలకుండా అరికట్టేందుకు చెత్త కుప్పలను తరలించేలా బుధవారం టైమ్స్ ఆఫ్ వార్త తెలుగు దినపత్రికలో పడకేసిన పారిశుధ్యం అనే శీర్షికన వార్తా కథనాన్ని ప్రచురించడం జరిగింది. ఈ వార్త కథనానికి స్పందించిన జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య జిహెచ్ఎంసి సిబ్బంది ద్వారా చెత్తకుప్పలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా డిసి తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ కాలనీలను చెత్త రహిత కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ జిహెచ్ఎంసి కి సహకరించాలని ఇంటిలో చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బండికి వేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అధికారులతో ప్రజలు సహకరించినప్పుడే సత్ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా శుభోదయ కాలనీవాసులు డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యకు, ఫీల్డ్ అసిస్టెంట్ రాకేష్ కు, వార్తా కథనాన్ని ప్రచురించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేసిన టైమ్స్ ఆఫ్ వార్త ఎల్ బి నగర్ ప్రతినిధి కి కృతజ్ఞతలు తెలియజేశారు.





పడకేసిన పారిశుద్ధ్యం



# రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

- మిగులు విద్యుత్ ఆదాయం వారికే.. వంటగ్యాస్ బదులు సోలార్ సిలిండర్
- వినూత్న ఆలోచనలు చేయండి : విద్యుత్‌శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- సరఫరాలో అంతరాయాలు ఉండొద్దు
- రాష్ట్రం బిజినెస్ హబ్ కాబోతోంది
- భవిష్యత్ అవసరాలకనుగుణంగా విద్యుత్తు అందుబాటులో ఉండాలి
- ఖాళీ భూముల్లో సోలార్ ప్లాంట్లు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విద్యుత్‌శాఖ అధికారుల్ని ఆదేశించారు. దీనికోసం కొండారెడ్డిపల్లెను పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని, అక్కడి ఫలితాలను బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి విద్యుత్‌శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంధనశాఖ కార్యదర్శి రోనాల్డ్‌రోస్, ఉత్తర, దక్షిణ డిస్కంల సీఎమ్‌డీలు వరుణ్‌రెడ్డి, ముషారఫ్ ఫారూఖీ, ట్రాన్స్‌కో జేఎమ్‌డీ శ్రీనివాసరావు, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రైతుల్ని సోలార్ విద్యుత్ వైపు ప్రోత్సహించాలని సూచించారు. వారి అవసరాలకు ఉచితంగా కరెంటును వాడుకున్న తర్వాత, మిగులు విద్యుత్‌ను డిస్కంలు తీసుకొని, ఆ ఆదాయాన్ని రైతులకే ఇవ్వాలని చెప్పారు. అలాగే వంటగ్యాస్ సిలిండర్ స్థానంలో సోలార్ గ్యాస్ సిలిండర్ వినియోగం సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని కోరారు. ఇప్పటికే సోలార్ కుక్కర్లు, సోలార్ ఓవెన్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు. నీటిని వేడి చేయడానికి సోలార్ సిలిండర్లు వినియోగిస్తున్నారనీ, అలాంటప్పుడు వంటకు ఎందుకు వినియోగించుకోకూడదని ప్రశ్నించారు. దీనివల్ల ప్రజలకు మరింత ఆరోగ్యవంతమైన, పోషక విలువలు ఉన్న ఆహారం అందుతుందని చెప్పారు. దీని సాధ్యాసాధ్యాలపై తక్షణం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. వీటిపై మహిళా సంఘాలకు శిక్షణ అందించి వారిని సోలార్ సిలిండర్ బిజినెస్ వైపు ప్రోత్సహించాలని చెప్పారు. రాబోయే రోజుల్లో తెలంగాణ బిజినెస్ హబ్‌గా మారబోతున్నదనీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్‌ను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దీనికోసం ఐటీ, పరిశ్రమల శాఖలతో సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో క్రమేణా సోలార్ విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలనీ, వివిధ ప్రభుత్వ శాఖల్లో వినియోగంలో లేని భూముల్లో సోలార్ విద్యుదుత్పత్తికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అటవీ భూముల్లోనూ సోలార్ విద్యుదుత్పత్తికి చర్యలు చేపట్టాలనీ, ఏటా 40వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓవర్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారచర్యలు చేపట్టాలనీ, నిరంతర విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యుత్ సరఫరా విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని కోల్పోవద్దని హెచ్చరించారు.

**పునరుద్ధరణ వేగవంతం చేయండి: విద్యుత్‌శాఖ మంత్రి భట్టి**

మిగతా 8లో..

# అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

- మెదక్ జిల్లాను ప్రగతి పథంలో ముందు వరుసలో వుంచాలి
- భూ పరిష్కారాలకు గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి
- ప్రతి విద్యార్థికి, జబ్బు పడ్డ వ్యక్తికి నాణ్యమైన ఉచిత విద్య వైద్యమే ప్రభుత్వ ధ్యేయం
- అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి చేయాలీ
- జిల్లా వ్యాప్తంగా ట్రామ, డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు చేయాలి
- పారిశ్రామికవేత్తలు విద్యాభివృద్ధికి నిధులు కేటాయించాలి
- అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది
- మెదక్ జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో వైద్య ,ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహ



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం విద్య, ఆరోగ్య, పంచాయతీ,మున్సిపల్,వ్యవసాయ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరి గేషన్, విద్యుత్ ,అభయ హస్తం, ఆర్టీసీ శాఖలపై జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ తెలంగాణ అంటే భూ పోరాటాల చరిత్ర అని, భూ పరిష్కారాలకు గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యల పరిష్కరించాలన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపాలని, అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ5 పథకాలు అందాలన్నారు. రాష్ట్రంలోఉన్న విద్యాలయాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలన్నారు. రాష్ట్రంలో జబ్బు పడ్డ ప్రతివారికి ఉచిత నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అక్షయపాత్ర అదనపు వంటగదిని మెదక్ లో ఏర్పాటు చేసుకోవడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మెదక్ ప్రభుత్వ దవఖానలో 30 రోజుల్లో సిటీస్కాన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ట్రామా ,డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పాలన్నారు. జిల్లాలో ఉన్న పారిశ్రామికవేత్తలు విద్యను ప్రోత్సహించడానికి నిధులు కేటాయించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని, రోగుల సమాచారం రికార్డ్ చేయాలని, ధరలు సూచిని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో నూతన మెడికల్ కళాశాలకు అభ్యర్థించామని.. అది పరిశీలనలో ఉందన్నారు. వ్యవసాయం లాభసాడి చేయాలని, జిల్లాలో అర్హత గల రైతులందరికీ రుణమాఫీ

మిగతా 8లో..

# ఆర్చరీలో భారత్‌కు స్వర్ణం




**పారిస్ :** పారాలింపిక్స్‌లో భారత్‌కు మరో స్వర్ణం లభించింది. పారిస్ లో జరుగు తున్న పోటీల్లో బుధవారం భారత విలుకా డు హర్వీందర్ సింగ్ పురుషుల రికర్వ్ ఆర్చరీ ఓపెన్ ఈవెంట్ లో స్వర్ణ పతకం సాధించాడు.పోలెండుకు చెందిన లూకాస్ పై 6-0 స్కోరుతో విజయం సాధించాడు. పారాలింపిక్స్ చరిత్రలో ఆర్చెరీలో భారత్‌కు ఇదే తొలి స్వర్ణం కావడం విశేషం.



- సుడిగాలులకు నేలకూలిన లక్ష వృక్షాలు
- టోర్నడో తరహాలో వీచిన గాలులు
- 200 హెక్టార్లలో నేలకూలిన చెట్లు
- వేర్లతో సహా నేలకొరిగిన 50 వేల చెట్లు
- అడవిని పరిశీలించిన పీసీసీఎఫ్ డోబ్రియాల్

# మేడారంలో అరణ్య రోదన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అంతుచిక్కని ప్రళయం మేడారం అడవుల్లో విధ్వంసం సృష్టించింది. సుడిగాలుల బీభత్సం అడవిని మింగేసింది. ఏళ్ల తరబడి పెరిగిన వేలాది చెట్లు నేలకూలాయి. ములుగు జిల్లా తాడ్వాయి –మేడారం రిజర్వ్ ఫారెస్ట్ లో జరిగిన ఈ సంఘటన అటవీ శాఖ అధికారులకే అంతుచిక్కడం లేదు. టోర్నడో తరహాలో సృష్టించిన ప్రళయంపై అటవీ శాఖ అధికారులు ఎటూ తేల్చలేకపోతున్నారు. ములుగు జిల్లా ఏ టూరునాగారం వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం పరిధిలో తాడ్వాయి - మేడారం రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నది. వేలాది ఎకరా ల్లో విస్తరించిన ఈ అటవీ ప్రాంతంలో ఎన్నో అరుదైన వృక్షాలతోపాటు మెడిసినల్ మొక్కలు కూడా ఉన్నాయి. ప్రధానంగా టేపధానంగా, మద్ది, పెద్దేగి, జిట్రేగి, నల్లమ ద్ది, ఎజిత, నారవేప, రావి, గుంపెన, పచ్చ గంధం మొక్కలన్నీ సుడిగాలి బీభత్సానికి నేలకూలాయి. 200 హెక్టార్లలో 50 వేల వృక్షాలు వేర్లతో సహా నేలకొరిగాయి. గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు మబ్బులు, గాలి పెద్దగా వీచడం వల్ల సుడిగాలిలా మారి ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. మేడారంలో సుడిగాలి బీభత్సం సృష్టించిన అటవీ ప్రాంతాన్ని స్థానిక డిఎఫ్ఓ రాహుల్ జాదవ్ తో కలిసి పీసీసీఎఫ్ డోబ్రియాల్ పరిశీలించారు. వేలాదిగా వృక్షాలు వేర్లతో సహా నేలకొరగడంతో ఖంగు తిన్నారు. ఇలాంటి పరిణామాన్ని తన 38 ఏళ్ల సర్వీసులో చూడలేదని పేర్కొన్నారు. గతంలో కూడా ఎన్నిసార్లు భారీ వర్షాలు కురిసినప్పటికీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. అటవీ శాఖ చరిత్రలోనే కనీవినీ ఎరుగని ఘటనగా ఆయన పేర్కొన్నారు. అడవిలో జరిగిన ప్రళయంపై తేల్చడానికి అటవీ శాఖ రంగంలోకి దిగింది. ఇలా జరగడానికి కారణాలు తెలుసుకునేందుకు వివిధ శాఖలతో సమన్వయం చేసుకునే దిశగా ప్లాన్ చేసింది. ఇప్పటికే ఐఎండి అధికారులతో ప్రాథమికంగా చర్చించారు.

మిగతా 6లో..

## పదోన్నతులు ఇచ్చేందుకు అంగీకారం

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి




సింగరేణి ఏరియా యజమాన్యం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రతిపాదన మేరకు ఏరియాలో వివిధ కేటగిరి కార్మికులు 609 మందికి పదోన్నతులు ఇవ్వడానికి అంగీకరించిందని, దానిని సెప్టెంబర్ నుండే అమలు చేయడం జరుగుతుందని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమ నాథుని సుదర్శన్‌లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దీంతోపాటు ఏరియాలోని జివిటిసి శిక్షణ కేంద్రంలో శిక్షణకు వచ్చే కార్మికులు వేసవి కాలంలో వేసవి తాపానికి ఇబ్బందులు పడుతున్నారని యూనియన్ ఆధ్వర్యంలో యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేయగా శిక్షణ కేంద్రం తరగతి గదులను ఏసీ రూం లుగా మార్చడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా సమస్యను పరిష్కరించిన ఏరియా జనరల్ మేనేజర్ కు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏఐటియుసి యూనియన్ ఎల్లప్పుడూ కార్మిక సమస్యలు పరిష్కరిస్తూ, కార్మికులు పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరం 2023-24 లో సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇవ్వాలని కోరారు.

## కమ్మ సేవ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్లు పంపిణీ




టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

కమ్మ సేవా సమితి ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలోని నల్లగొండ పోచమ్మ వాడ, జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో కొల్లి భారతి, డాక్టర్ కొల్లి విష్ణువర్ధన్ రావు ల తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు 116 భోజనం ప్లేట్లు, వాటర్ బాటిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కొల్లి విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువుకొని, తద్వారా విద్యార్థులు అందరూ వివిధ రంగాల్లో ఉన్నత స్థాయి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ రావు, డాక్టర్ ఉదయ్ కుమార్, సేవాసమితి సభ్యులు వడ్డే వినయ్ కుమార్, వెనిగళ్ళ శ్రీనివాసరావు, బోతనపల్లి కృష్ణమూర్తి, గంగవరపు శ్రీహరి, గొడవర్తి సత్యనారాయణ, మేడసాని చెన్నకేశవులు, వాసిరెడ్డి రాజేంద్రప్రసాద్, బాలిన ప్రసాద్, గంగవరపు శ్రీనివాసరావు, గద్దె శ్రీనివాస్, గంగవరపు హరినారాయణ, సయింపు శ్రీనివాస్, ఆర్కే ప్రసాద్, బెజవాడ లక్ష్మీనారాయణ, బోతనపల్లి లక్ష్మీ, గద్దె శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పసునూటి మనీషా పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని విద్యానగర్ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల (ఎంపీఎస్) విద్యార్థులకు బుధవారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజు మాట్లాడుతూ, ముందుగా ఈ కార్యక్రమానికి సహకరించిన పసునూటి మనీషా కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులంతా బాగా చదువుకొని, ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని, ఎవరు చెడు మార్గంలో పయనించ వద్దని సూచించారు. మంచిగా చదువుకొని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు సేవభావం కలిగి ఉండి, నిరుపేదలకు, నిస్సహాయులకు చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చింటూ, ఆలీం, సాయి, తేజ, వంశీ, మల్లేష్ లు పాల్గొన్నారు.

## ఊరు మందమర్రి వాగుపై వెంటనే వంతెన నిర్మించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి పెద్ద వాగుపై వెంటనే వంతెన ను నిర్మించి, ప్రజల సమస్యలు తీర్చాలని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు, చెన్నూరు నియోజకవర్గం నాయకుడు ఆవుల సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు కలిసి, సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధిక వర్షపాతం దృష్ట్యా పెద్దవాగు వరద ఉధృతి తీవ్రంగా ఉందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వంతెన నిర్మాణం కొరకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలో దోమల నియంత్రణకు శానిటేషన్ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు మేకల పవన్ కళ్యాణ్, ఆవుల శ్రావణ్ కుమార్, అర్చనపెల్లి చరణ్, కోటపల్లి అజయ్ లు పాల్గొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు సహాయక చర్యలు అందించాలి





- భారీ వర్షాలు, వరదల వల్ల నిరాశ్రయులైన బాధితులకు మనోధైర్యం నింపిన, లిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- పారిశుద్ధ్యం, వైద్యం, అంతర్గత రోడ్లు మరమ్మత్తులు, బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీపై దృష్టి పెట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిది

బుధవారం మరిపెడ మండలం పురుషోత్తమయి గూడెం, బాలిని ధర్మారం, సీతారాం తండ, ఉల్లేపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ బుధవారం మరిపెడ మండలం బాలిని ధర్మారం లో (30) కుటుంబాల గృహాలులను సందర్శించి, జరుగుతున్న, సహాయక చర్యలు, ఇంటింటి సర్వే పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు, సీతారరాం తండా, లో పరిశుభ్రత, వైద్య శిబిరాల నిర్వహణపై అధికారులకు తగు ఆదేశాలు సూచనలు జారీ చేశారు, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు, భోజనం వసతి కల్పించారు, బాధితులతో స్వయంగా మాట్లాడుతూ అందుతున్న సహాయక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఊల్లేపల్లి గ్రామంలో చేపడుతున్న సర్వే, బాధితులకు అందిస్తున్న సేవలను మరింత వేగంగా అందించాలని, వారి యొక్క అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్యం, సానిటేషన్, వైద్య శిబిరాలు, రహదారుల మరమ్మత్తులు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రతినిత్యం పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు అందించే సేవలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. ఈ పర్యటనలో రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, డి ఆర్ డి ఓ పి డి మధుసూదన రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ నర్మదా, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, తహసిల్దార్ సైదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అధికారులకు సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఏరియా సివిల్ కార్యాలయంలో కార్యాలయ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న బండారి రాజేందర్, జెఈ వెంకటేశ్వరావు లను ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ ముఖ్య గౌరవాధ్యక్షుడు పరంధాం కుమార్, గౌరవ అధ్యక్షులు టి తిరుపతిరెడ్డి, అధ్యక్షుడు బర్ల నాగ మల్లేష్ లు మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ చేసిన అధికారులతో వారికి ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమను సన్మానించిన అసోసియేషన్ సభ్యులకు, తమ తోటి ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గుంటి రవీందర్, ప్రధాన కార్యదర్శి బర్ల చంద్రశేఖర్, కోశాధికారి సిహెచ్ శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు, సివిల్ కాంట్రాక్టర్లు, సివిల్ డివైఎస్ఈ శ్రీధర్, జెఈ దేవకుమార్, సివిల్ సూపర్వైజర్లు, సివిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రుణ మాఫీ పొందని రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఇప్పటివరకు రేషన్ కార్డు లేక రుణమాఫీ పొందని మండల పరిధిలోని రైతులు గురువారం సండ్రోన్ పల్లి గ్రామంలోని రైతు వేదికలో సంప్రదించి, తమ పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు కనకరాజు, ముత్యం తిరుపతి లు తెలిపారు. బుధవారం పులిమడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో పులిమడుగు అందుగులపేట, కోటేశ్వరరావు పల్లి, క్యాతన పల్లి, అమరావతి గ్రామాలకు చెందిన సుమారు 70 మంది రైతు కుటుంబాల వివరాలను రైతు రుణమాఫీ ప్రత్యేక యాప్ లో వారి కుటుంబ సభ్యుల నిర్ధారణతో నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ప్రక్రియతో రైతు కుటుంబాలకు నాలుగో విడత రైతు రుణమాఫీకి అర్హత సాధిస్తారని తెలిపారు. రేషన్ కార్డులు లేక రుణమాఫీ పొందని రైతులు రైతు వేదికలో సంప్రదించాలని, దానికి వారి కుటుంబ సభ్యులతో పాటు వారి ఆధార్ కార్డులు, కుటుంబ ధృవీకరణ పత్రం వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నీలయ్య, రాజు నాయక్, బొలిశెట్టి తిరుపతి లు పాల్గొన్నారు.

## నాగారం అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషక ఆహార వారోత్సవాలు



### డాక్టరు జ్యోతి మేడం ఆధ్వర్యంలో

టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నాగారం గ్రామంలో శుభ మధ్యాహ్నం నాగారంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో సెషన్ జాతీయ పోషకాహార వారోత్సవాలు నిర్వహించబడ్డాయి. పిల్లలకు గ్రోత్ (ఎత్తు బరువు) పర్యవేక్షించారు. మరియు తల్లులకు పోషకాహార ఆహారంపై ఆరోగ్య విద్యను పర్యవేక్షించారు, ఇందులో డాక్టర్ జ్యోతి మేడమ్ వైద్య అధికారి పాల్గొన్నారు, నగరం -వర్కట్‌పల్లిలో సుకన్య మామ్ సూపర్‌వైజర్ పారిజాత ,శిరీష సుజాత, లక్ష్మి ఆశా వర్కర్లు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు.. తెరుచుకోనున్న గేట్లు



టైమ్స్ ఆఫ్ వార్తు-'బాన్సువాడ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిజం సాగర్ ప్రాజెక్టు జలకలను సంతరించుకుంది భారీ వర్షాల కారణంగా నిజం సాగర్ ప్రాజెక్టులోకి 18 వేల క్యూసెక్కుల ఇన్ఫ్లో వచ్చి చేరుతున్నట్లు నీటిపారుదల శాఖ అధికారి ఈ ఈ సొలోమన్ తెలిపారు. పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు గాను, ప్రస్తుతం 1403.21 అడుగుల నీరు నిల్వ ఉంది. అదేవిధంగా పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15.268 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ఏ గువ ప్రాంతం లో నుండి హల్ది వాగు, పోచారం ప్రాజెక్టు నుండి పొంగి ప్రవహిస్తున్న నీరు ఉధృతంగా వచ్చి నిజం సాగర్ ప్రాజెక్టు లోకి చేరుతుంది. మరో కొద్ది గంటలలో నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి మట్ట నికి చేరుకుంటుందని, ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువ మం జి ర నదిలోకి వదలను ఉన్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, వరద నీటితో ప్రవహిస్తున్నందున ప్రజలు, రైతులు, గొర్ల కాపరులు, ఎవరు కూడా మంజీరా నది పర్యాయ ప్రాంతంలో, నీటి ప్రవాహంలోకి, కాలువలోకి దిగరాదని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం సాయంత్రంలోగా నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లను తెరువనున్న సందర్భంగా డిఎస్పి సత్యనారాయణ, రూరల్ సీఐ సంపంగి సత్యనారాయణ గౌడ్, స్థానిక నీటిపారుదల శాఖ ఈ ఈ సొలోమన్ తో కలిసి ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రాజెక్టు పైకి వచ్చే పర్యాటకులకు ఉధృతంగా ప్రవహించే నీళ్ల వద్దకు వెళ్లి సెల్ఫీలకు గాని, వీడియోలు గాని తీయకుండా జాగ్రత్త వహించాలని ఎస్ఐ సుధాకర్ కు సూచించారు. ప్రాజెక్టు గేట్లు వదులుతున్న సందర్భంగా దిగువన మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మాజీ ఉపసర్పంచ్ ఇక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో. నిన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి నివాసం వద్ద హైదరాబాదులో కలుసుకొని. గ్రామ అభివృద్ధి గురించి చర్చించినారు. గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కొన్ని కాలనీలలో సిసి రోడ్లు. అండర్ పాస్ డ్రైనేజీలు లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు గురి అవుతున్నారని తెలిపినారు. గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులు కేటాయిస్తానని గ్రామంలోని ఎక్కడెక్కడ సిసి రోడ్లు కావాలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలో మీరు ఎస్టిమేంట్ కొలతలు వేసుకొని ఎంతవరకు నిధులు అవసరము చెప్పిన వెంటనే నిధులు కేటాయిస్తానని సానుకూలంగా స్పందించినారు .ఎమ్మెల్యే కి గ్రామ శాఖ తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ఉప సర్పంచ్ ఇక్కుర్తి స్వామి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపినారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
05-09-2024
3

# గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం పోలీస్ అనుమతి తప్పకుండా తీసుకోవాలి




● గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

● సబ్ ఇన్స్పెక్టర్ నాగుల్ మేరా

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

గణేష్ విగ్రహ ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల కోసం ముందుగా వారు ఏర్పాటు చేస్తున్న గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ ప్రదేశం మొదలగు సమాచారం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policep orta l.ts police. gov. in/ index. htm ద్వారా మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం స్టేష ఓన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు.

అదేవిధంగా గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ మైకు పర్మిషన్ విధ్యుత్ శాఖ నుండి పర్మిషన్ తీసుకోవాలని సూచిం చారు. గణేష్ మండలంలో ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు జరగాలని ఎటువంటి గొడవలు జరగకుండా యువత కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకొని విజ్ఞప్తి చేశారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నిర్వాహకుల పేర్లు మరియు సంప్రదింపు నంబర్లు పొందుపర్చాలి. విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందా లి. నిర్వాహకులు “విగ్రహాలను రహదారిలో కాని వివాదాస్పద స్థలాల్లో ప్రతిష్టించవద్దని విజ్ఞప్తి.ప్రధాన రహదారులపై మరియు ట్రాఫిక్ రద్దీగా వుండే రహదారులపై విగ్రహాలను ఏర్పాటు చేయరాదు. పోలీసులకు సమర్పించేటప్పుడు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి దానిని వారి దరఖాస్తులకు జతచేయాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు. నాణ్యమైన విద్యుత్ తీగలు మరియు పరికరాలు గణేష్ పండల వద్దఉపయోగించాలి. మండపాల వద్దలకు అనుమతి ఇవ్వబడదు,రెండు మైక్ తో కూడిన స్పీకర్లు(ధ్వని పరిమాణం తప్పనిసరిగా నాన్ డిస్టబెన్స్ లెవెల్లో ఉండాలి) మాత్రమే అనుమతించబడ తాయి.అదేవి ధంగా ఉదయం 6.00 నుండి రాత్రి 10.00 వరకు సమయ ాలను అనుసరించి మైక్ సౌండ్ సిస్టమ్ వినియోగించాలి. గణే ష్ మండ పాల వద్ద అసభ్యకరమైన నృత్యాలు, కార్యక్రమాలు చేపట్టకూడదు.ప్రతి గణేష్ మండపంలో ఇద్దరు సభ్యులు 24 గంటలు ఉండేలా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రతి గణేష్ మండపం వద్దనోటీసు బోర్డును,పాయింట్ బుక్ ఏర్పాటు చేసి తప్పనిసరిగా నిర్వాహకుల సంప్రదింపు నంబర్లు మరియు వివరాలను పొందుపర్చాలి. అగ్ని ప్రమాదాలను నివారించడా నికి ప్రతి మండపం దగ్గర తప్పనిసరిగా ఫైర్ ప్రూఫ్గా ఉండేలా చూసుకోండి. తగినంత నీరు ఇసుక అం దుబాటులో వుండాలి.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు. అలాంటి ప్రచారాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీ సులకు సమాచారం అందించాలి. సోషల్ మీడియాలో అసభ్య కరమైన మరియు మతపరమైన సందేశాల రూపంలో పుకార్లు వ్యాప్తి చేసే వ్యక్తులపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

## పదో తరగతిలో 100% ఫలితాలు రావాలి
## కలెక్టర్ ఆశిష్ సం గ్ వన్ ఆ దేశం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

పదవ తరగతిలో 100% ఫలితాలు వచ్చేలా పనిచేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సిం గ్ వన్ ఆదేశించారు. బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, వంటశాలను పరిశీలించారు. గ తేడాది ఫలితాల్లో 75% ఫలితాలు రావడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. మాత శిశు ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పట్టణంలోని కల్కి చెరువు, ఉద్యానవనాన్ని, సందర్శించారు. ఆయన వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, తహసిల్దార్ వరప్రసాద్, ఎంఈఓ పి. నాగేశ్వరరావు, ఎంపీడీవో బసీరుద్దీన్, ఎంపీ ఓ సత్యనారాయణ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ జగదీష్ ఏ ఈ గజానంద్, తదితరులు, ఉన్నారు.

## వరికి వైరస్.. ఆందోళనలో అన్నదాత..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని సంఘం, అం కోల్, గ్రామంలో నిజం సాగర్ ఆయకట్టు కింద సాగుతున్న వరి పంట ప్రస్తుతం పొట్ట దశలో ఉంది. వందల ఎకరాల్లో సాగవుతున్న వరి పంటకు వైరస్ సోకడంతో ఎకరాలకు ఎకరాలే ఎండిపోయినట్టుగా ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి, రైతులకు ఆ వైరస్ పట్ల అవగాహన కల్పించి, తగు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో తక్షణమే స్పందించి అన్నదాతలను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## సంఘంలో ఎంపీడీవో పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని సంఘం ,అం కోల్ తాండ గ్రామంలో ఎంపీడీవో సూర్యకాంత్ బుధవారం పర్యటించారు. సంఘంలో త్వరలో జరగనున్న వార్డుల విభజనపై పంచాయతీ కార్యదర్శి అనీల్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అం కోల్ తండాలో పారిశుద్ధ్య పనులు, అంగన్వాడి సెంటర్, స్కూలు, ప్రైమరీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. అయిన వెంట కార్యదర్శి ముఖి ద్, హెడ్మాస్టర్ బాలరాజ్, అంగన్వాడీ టీచర్, తదితరులు, ఉన్నారు.

## రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి గోపాల్ రుణమాఫీ కానీ రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సంద ర్భంగా రేషన్ కార్డు లేని రైతుల ఫోటోలు తీసి అప్లో అప్లోడ్ చేశారు. రేషన్ కార్డు లేనందువల్ల రుణమాఫీ కానీ రైతులు వారి ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్ తో తమను సంప్రదిస్తే వారి వివరాలు ప్రభుత్వానికి పంపిస్తామని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సదవకాశాన్ని అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## పిఎస్ఆర్, కేబిఆర్లను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విద్యాధికారి రాజు..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి (పి. ఎస్. ఆర్.) ,రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు (కె..బి..ఆర్) లను బుధవారం మర్యాదపూర్వకంగా బాన్సువాడలోని అయిన స్వగృహంలో కలిసిన కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాల ల పని తీరు, మౌలిక వసతుల కల్పన, విద్యా బోధన, మధ్యాహ్న భోజన పథకం పనితీరు, ఉపాధ్యాయుల ఖాళీలు, సౌకర్యాలు, స్థితిగతులు, ఇతరత్రా అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఆయన వెంట బాన్సువాడ మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు, తదితరులు, ఉన్నారు.

# నిజాంసాగర్ నీటిని విడుదల చేసిన పోచారం, బాలరాజ్



ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

భారీ వర్షాలతో మంజీరా నదికి పెద్ద ఎత్తున వరద వచ్చి నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో వరద గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . రాష్ట్ర అగ్రస్ చైర్మన్ కాసుల బాలరాజు. ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో తో కలిసి ప్రాజెక్టు వద్ద గంగమ్మ కు పూజలుచేసినపోచారం .నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి వస్తున్న, దిగువన విడుదల అవుతున్న వరద నీటి వివరాలను పోచారం కి వివరించిన ఇరిగేషన్అధికారులు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. భారీ వర్షాల కారణంగా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 18,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి నీటి మట్టం 1405.00 అడుగులు గాను ప్రస్తుతం 1403.45 అడుగుల నీరు నిల్వ ఉందని,పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలకు కాగా ప్రస్తుతం 15.9 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా దిగువన మంజీరా నదిలోకి నీటిని వదులుతున్నందున మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉ ండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## కామారెడ్డి ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా బాన్సువాడలో శ్రీకృష్ణ ఉత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

కామారెడ్డి ఇస్కాన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ సరస్వతీ ఫంక్షన్ హాల్ లో శ్రీకృష్ణ ఉత్సవాలు బాన్సువాడ నందు ఘనంగా నిర్వహించబడ్డాయి.అందులోభాగంగా సాయంత్రం 4 గం.ల నుండి భజనలు, కీర్తనలు, సాంస్కృతిక ఉత్సవాలు, అభిషేకం,అన్నదాన మహెూత్సవం రాత్రి 10 గం.ల వరకు జరిగాయి.గత నెల రోజులుగా బాన్సువాడ పట్టణంలో గల వివిధ పాఠశాలలోని విద్యార్థులకి నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు పోచారం శ్రీనివాసరెడ్డి , పుర ప్రముఖుల చేత బహూకరించబడ్డాయి. కార్యక్రమంలో పాల్గొన్నట్టువంటి కామారెడ్డి పట్టణ పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా కృష్ణాష్టమి వేడుకలో పాల్గొని శ్రీ కృష్ణ భగవానుని కృపను తన నామ సంకీర్తన శ్రవనము ద్వారా పొందడము జరిగింది అని ఇస్కాన్ కామారెడ్డి అధ్యక్షులు శ్రీమాన్ వెంకట దాస్ తెలియజేశారు,ఇస్కాన్ ముఖ్య ప్రముఖులు శ్రీరామ దాస్ (హైదరాబాద్) శ్రీమాన్ సిద్ధ బలరాం దాస్ (నిజామాబాద్),అయ్యప్ప ఆలయ కమిటీ భక్తులు తదితర భక్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బైరాపూర్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ గౌడ్ మృతి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం బైరాపూర్ సహకార సంఘం చైర్మన్ రామకృష్ణ గౌడ్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన చేనేత కార్మికులు



చేనేత కార్మికుల సమస్యల పట్ల వినతిపత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు

రిపోర్టర్ గజం శ్రవణ్ :సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక,గ్రామానికి చెందిన చేనేత కార్మికులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ని కలిసి పద్మశాలి సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా చేనేత కార్మికుల వద్ద నిలువ ఉన్న వస్త్రాలను అమ్ములు పోయే విధంగా,చేనేత మిత్ర స్కీం,చేనేత సహకార సంఘాల ఎన్నికలను త్వరగా నిర్వహించాలని విన్నవించారు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సానికులంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ . పుట్టపాక గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యం. గజం నరసింహ. గజం రమేష్. గంజి వెంకటేశ డాక్టర్ . గంజి కృష్ణయ్య . పెంబర్ల కృష్ణ. పగిడిమర్రి బావనర్సి. గాజుల వెంకటేశ. జెల్ల మార్కొండయ్య. దోనూరు జైపాల్ రెడ్డి,దేప ప్రవీణ్ రెడ్డి,చేనేత కార్మికులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలపై సబ్ కలెక్టర్కు బిజెపి ఫిర్యాదు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని కల్కి చెరువు శిఖం భూముల కబ్జాలకు పాల్పడుతున్న వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నాయకులు సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా ,పట్టణ అధ్యక్షుడు తృప్తి శివ ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పయ్యావుల శంకర్ గౌడ్, కొండాని గంగారం, కొనాల గంగారెడ్డి, చిరంజీవి, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## బైరాపూర్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ గౌడ్ అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం బైరాపూర్ సహకార సంఘం చైర్మన్ రామకృష్ణ గౌడ్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సాయంత్రం మైలారం గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియలో భాగస్వాముల య్యారు. అంతకుముందు వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా వ్యక్తం చేశారు. ఆయన లేని లోటును తట్టుకొని శక్తి యుక్తులు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని మనసారా వేడుకున్నారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
05-09-2024



# పంట నష్టం సర్వేలో వ్యవసాయ అధికారులు



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

మండ పరిధిలోని నాగులవంచ, చిన్న మండవ, సీతంపేట గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతు పొలాలను మండల వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ముఖ్యంగా ఇటీవల కురిసిన వర్షాలకు పెసర పంట తీవ్రంగా నష్టపోయింది .ప్రతి రైతు పొలంలో కలియ తిరుగుతూ వ్యవసాయ అధికారులు అంచనాలు వేసినారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ ఇన్చార్జి అధికారి అనిల్ కుమార్ ,నాగులవంచ వ్యవసాయ విస్తరణ అధికారి అధికారిని కళ్యాణి , రైతులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ డిప్లమాలో గోల్డ్ మెడల్ సాధించిన సంస్థాన్ యువతి



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**

రిపోర్టర్ గజం శ్రవణ్ : ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో అగ్రికల్చర్ డిప్లమాలో యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ అందుకున్న సంస్థాన్ నారాయణపురం మండలంలోని కోతులాపురం గ్రామానికి చెందిన కురిమిద్దె నికిత.

# సహాయక చర్యలలో నాగులవంచ గ్రామ పంచాయతీ వర్కర్స్



**టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని**

వరద బాధితులకు సహాయక చర్యలలో భాగంగా పెద్ద తండ, జలగం నగర్ వీధుల లో గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక ఆధ్వర్యంలో బ్లీచింగ్ చల్లుతున్న నాగులవంచ గ్రామ పంచాయతీ వర్కర్స్.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**

రిపోర్టర్ గజం శ్రవణ్ :సంస్థాన్ నారాయణపురం జైహింద్ ఫంక్షన్ హాల్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ అల్లుడు సుర్వి కుమార్ గౌడ్- అనిత దంపతుల కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నరుడుని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న గారు,మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొనారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**





రిపోర్టర్ గజం శ్రవణ్ :కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండలం మాజీ అధ్యక్షుడు ఎండి నహీం షరీఫ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రహీం షరీఫ్ గారి తల్లి గారు మహమ్మద్ రహిమ తున్నిసా బేగం నిన్న రాత్రి మృతి చెందారు ఈరోజు వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, అంది నరేష్ యాదవ్, ఉప్పల నాగరాజు, అబ్బు, బద్దుల సోమయ్య, ఎర్రోళ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్ - ఉన్ - నబీ వేడుకలు



- శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- అవాంఛనీయ ఘటనలు తావులేకుండా గట్టి బందోబస్తు.. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్
- మండపాల వద్ద సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్ - ఉన్ - నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం జరిపి కీలక సూచనలు చేశారు. మిలాద్ - ఉన్ - నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు.

## ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు.. కలెక్టర్

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎంతో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక ఒకేసారి వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరకు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాలకు ప్రభుత్వం తరపున ఉచితంగా విద్యుత్ సరఫరా చేయనున్నందున, మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్ఠించాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద శబ్ద కాలుష్యం కలిగేలా డీ.జే సౌండ్లతో హోరెత్తించకుండా భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, తాగునీరు, బారికేడింగ్, ట్రాఫిక్ క్రమబద్దీకరణ, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, గోదావరి పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, జెండా బాలాజీ వేడుకల సందర్భంగా నిర్ణీత రోజుల్లో మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ పరస్పరం సహకరించుకుంటూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## 750 కి పైగా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తాం.. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్థనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని, ఒక్క నిజామాబాద్ నగరంలోనే ఈసారి సుమారు 750 పైచిలుకు సీ.సీ కెమెరాలు నెలకొల్పుతున్నామని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. అయితే నిర్వాహకులు కూడా గణేష్ మండపాల వద్ద ఎవరివారు కనీసం ఒకటైన సీ.సీ కెమెరాను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. మంటపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళల్లో తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో చేసే పోస్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని, ప్రశాంతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండపం వద్ద పోలీసులను నియమిస్తామని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డిప్యూటీ మేయర్ ఇద్రీస్, అదనపు డీసీపీలు కోటేశ్వర్ రావు, బస్వారెడ్డి, ఆర్డీఓలు అంబదాస్ రాజేశ్వర్, రాజాగౌడ్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అనన్య కుటుంబానికి ప్రభుత్వం నుంచి నాలుగు లక్షల ఎక్స్గ్రేషియా అందిస్తాం



**నాలలో కొట్టుకుపోయి మృతి చెందిన అనన్య కుటుంబాన్ని పరామర్శించిన షబ్బీర్ అలీ**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ నగరంలో ని ఆనంద్ నగర్ లో నాలాలో కొట్టుకుపోయిన రెండు సంవత్సరాల బాలిక అనన్య కుటుంబాన్ని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ అనన్య తన నివాసానికి సమీపంలో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు ఓపెన్ డ్రెయిన్‌లో పడి చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. వారి కుటుంబానికి జరిగిన విషాదన్ని వారి గుండె కోతను ఎవరు కూడా పూడ్చలేరనీ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ప్రభుత్వం నుంచి నాలుగు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందిస్తామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం ప్రభుత్వ అధికారులు ప్రమాదకరమైన నాలాలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట నిజామాబాద్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశ వేణు, సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్, ఇతర నాయకులు ఉన్నారు.

# రావూజీ సంఘం పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాల అందజేత



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందుర్ ఆధ్వర్యంలో నగరంలోని రావూజీ సంఘం పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు రాచకొండ వైష్ణవి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో ప్రాతినిధ్యం వహించాలన్నారు. అంతేకాకుండా ఒక క్రీడాంశాన్ని ఎంచుకొని అందులో నిరంతరం సాధన చేస్తూ పట్టు సాధించాలన్నారు. కఠోర సాధన చేస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రాథనీధ్యం వహించేందుకు కృషి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న భారత క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ తేజస్వి కల, మాజీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అమృత అగర్వాల్, నేహా అగర్వాల్, క్లబ్ సభ్యులు, సంఘం ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రక్షిత మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి



**వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని రక్షిత మృతిపై ఉన్నతస్థాయి అధికారి ద్వారా సమగ్ర విచారణ చేపట్టాలని పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐపీఎస్యు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల అజాద్, ఏఐపీఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్ మాట్లాడుతూ. రుద్రూరు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి రక్షిత మృతిపై కలెక్టర్ పర్యవేక్షణలో కమిటీ వేసి ఉన్నత స్థాయి అధికారితో సమగ్రమైన విచారణ జరపాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శనివారం రోజున అనుమానస్పద స్థితిలో రుద్రూర్ పాలిటెక్నిక్ హాస్టల్ బాత్రూంలో విద్యార్థి రక్షిత చనిపోయే ముందు సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, కుటుంబ సభ్యులు రాకముందే అమ్మాయి మృతదేహాన్ని హుటాహుటిన హాస్పిటల్ కు తరలించడంపై అనుమానాలు ఉన్నాయన్నారు. మృతి చెందిన విషయాన్ని బయట ప్రపంచానికి తెలియనివ్వకుండా దాచే ప్రయత్నంలో భాగంగానే తల్లిదండ్రులు రాకముందే మృతదేహాన్ని ఆసుపత్రికి పంపించడం వెనుక ఆంతర్యమేముందని ప్రశ్నించారు. ప్రిన్సిపాల్, వార్డెన్ ల పర్యవేక్షణ లోపంపై చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థిని కుటుంబానికి పది లక్షల రూపాయలిచ్చి ఆదుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లపై ప్రభుత్వ ఉన్నతాధికారుల నిఘా, పర్యవేక్షణ కరువైందని, చాలా చోట్ల సీసీ కెమెరాలు లేవని, ఉన్నచోట పనిచేయడం లేదని ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రక్షిత మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని, జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ హాస్టల్ల పర్యవేక్షణకై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, కర్క గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్. అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి నిఖిల్, ఏఐపీఎస్యు నగర కార్యదర్శి సందీప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పిడిఎస్యు నాయకులు నాగేష్, నసిర్, మంగ, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు తీన్మార్ మల్లన్న ఆర్థిక సహాయం

**నల్గొండ వరంగల్ ఖమ్మం ప్రజలకు ఒక నెల జీతం రూ. 2,75,000 చెక్కు అందజేత**

**కాంగ్రెస్ గవర్నమెంట్ మీకు అండగా ఉంటుంది .. ఎవరు అధైర్య పడవద్దు**

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**




నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాలలో కురుస్తున్నటువంటి భారీ వర్షాల కారణంగా మన రాష్ట్రంలో అన్నిచోట్ల వరదలు వచ్చిన కానీ, ఈ మూడు జిల్లాలలో వరదలు ఎక్కువగా రావడం వల్ల దాదాపు ఐదువేల కోట్ల ఆస్తి నష్టం వాటిలిందని పత్రిక సమావేశంలో అన్నారు. ప్రజల ని త్యవసరాలు వదలలో కొట్టుకుపోయాయి, ప్రజలంత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వరదల బీభత్సానికి ప్రాణ నష్టం ఆస్తి నష్టం భారీ స్థాయిలో జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉమ్మడి నల్గొండ , వరంగల్, ఖమ్మం, ప్రజలు నన్ను ఎమ్మెల్సీగా గెలిపించిన ప్రజలు కష్టాల్లో ఉన్నటువంటి విచారకరమైన సంఘటనలో నేను ముఖ్యమంత్రి గారిని నా ఎమ్మెల్సీ జీతములో ఒక నెల జీతం 2, 75,000 రూపాయలను సీఎం రిలీఫ్ పండ్ వరద బాధితుల కొరకు చెక్కును అందజేస్తునాను అని తెలియజేశారు. ఎవరు అధైర్య పడవద్దు ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని అన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి




**వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థి రక్షితకు న్యాయం చేయాలి**

**పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులతో సంతకాల సేకరణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలుగా మారుతున్నాయని వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. రక్షిత మృతి పై సమగ్ర దర్యాప్తు చేయాలని, ప్రభుత్వం విద్యార్థి కుటుంబనికీ న్యాయం చేయాలని డిచ్ పల్లి ప్రభుత్వ ఇంటర్ కాలేజీలో విద్యార్థులతో సంతకాల సేకరణ పి.డి.ఎస్. యూ ఆద్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారని, గతంలో ప్రవేటు విద్యాసంస్థలలో ఇటువంటి ఘటనలు చూసాం కానీ ప్రస్తుతం ప్రభుత్వ సంస్థల్లో జరగడం చాలా బాధాకరమని అన్నారు. అంతేకాకుండా బాలికల వసతి గృహాలకు మహిళా వార్డెన్ కాకు ండా పురుషులను నియమించడం ఏందని, రక్షిత మృతిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు. అదేవిధంగా రుద్రూర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశా లలో పనిచేసే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్ ను విధుల నుంచి తొలగిం చాలి, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్గ్రేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యాసంస్థల్లో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. వై. యల్ జిల్లా సహాయ కార్యదర్శి సాయినాథ్, పి డి ఎస్ యు నాయకులు ప్రిన్స్, రవీందర్, రాకేశ్, నితిన్, సాయి, మౌనిక, సౌమ్య, లహరి, నికిత, నవ్య, బిందు, పండు, 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విష జ్వరాల నుంచి కాపాడాలి



**ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల, సంక్షేమ హాస్టల్, కేజీబీవీలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి వర్షాలు పడటం వలన జిల్లా వ్యాప్తంగా గురుకుల, సంక్షేమ హాస్టల్స్, కేజీబీవీ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు విష జ్వరాలు వస్తున్నాయ వెంటనే అధికారులు స్పందించి విద్యార్థులకు హాస్టల్స్ పరిసర ప్రాంతాలలో పరిశు భ్రంగా ఉంచాలని, దాంతోపాటు విద్యార్థులకు అవసరమైన మంచినీటి సౌకర్యం దాంతో పాటు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏఎన్ఎం, ఆర్.ఎం.పి డాక్టర్లు 24 గంటల పాటు విద్యార్థులకు అందుబాటులో ఉండేటట్టుగా చూడాలని అన్నారు. హాస్టల్ వార్డెన్ జిల్లా వ్యాప్తంగా సమయపాలన పాటించకుండా కాలయాపన చేస్తున్న వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని, దాంతో పాటు మెనూ పాటించని వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలో నిజామాబాద్ నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ, నాయకులు శివాజీ, స్వామి పాల్గొన్నారు.

## బోధన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వెంకటనారాయణ బదిలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



ఇదివరకు నిజమాబాద్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన వెంకట్ నారాయణ బోధన్ టౌన్ సిఐగా బదిలీ అయ్యారు. బోధన్ సీఐగా పనిచేసిన వీరయ్యను నిజామాబాద్ ట్రాఫిక్ సిఐగా బదిలీ చేశారు. దీనికి సంబంధించి అటాచ్మెంట్ తో కూడిన ఉత్తర్వులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ జారీ చేశారు. అయితే గతంలో పలువురు సిఐలు బదిలీ కాగా వెంకటనారాయణకు బోధన్ సీఐగా బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో తాజాగా వారికి అటాచ్మెంట్ తో కూడిన బాధ్యతలను అప్పగించారు.

## విద్యార్థిని రక్షిత మృతిపై విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలి



**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ లో గల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుకుంటున్న విద్యార్థిని రక్షిత మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి నిజనిజాలు నిగ్గు తేల్చాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గౌతమ్ కుమార్ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న రక్షిత మృతదేహం శనివారం ఉదయం హాస్టల్ బాత్రూంలో ఉరికి వేలాడుతూ ఉండడం, కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థిని తల్లిదండ్రులు రాకమునుపే బోధన్ జిల్లా ఆసుపత్రికి మృతదేహం తరలించడం, విద్యార్థిని చనిపోయే ముందు హాస్టల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని, టెక్నికల్ కారణాల వలన అది డిలీట్ అయిందని కారణాలు చెప్పడం ఇలా అనేక కారణాలు పలు అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. పాఠాలు చెప్పే అనేక మహిళా లెక్చరర్స్ ఉ ండగా పురుష వార్డెన్ ను ఎందుక్ నియమించారని ప్రశ్నించారు. లోపల ఏం జరిగిందో విషయాలను బయట చెప్పకుండా మొదటి సంవత్సరం విద్యార్థులను అదే రోజు ఇంటికి పంపించడం మరిన్ని అనుమానాలకు దారితీసిందని, కావున విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ఘటన వివరాలను తెలుసుకోవడానికి వెళ్లిన విద్యార్థి సంఘ నాయకులపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు నడిపింటి కార్తీక్, పివైఎల్ నాయకులు సుధాకర్, పిడిఎస్యూ నాయకులు రాహుల్, అనిల్, ఆకాష్, లక్ష్మణ్, ఓంకార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలకు రైతులకు నష్టపరిహారం అందించాలి

**ఇండ్లు కూలి నిరాశయులైన నిరు పేదలకు వెంటనే ఇల్లు కట్టియాలి**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి( పోతురాజు వెంకన్న)



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తుంగతుర్తి నియోజకవర్గం లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించి రైతులకు భరోసా కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. పత్రిక ప్రకటన ద్వారా తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతు పండించిన పంట పొలాలు నీట మునిగి పోవడం చేత ఆవేదనకు గురవుతున్నారు, మిరప చేనులు, పత్తి చేనులు, వారి ఇతర పంటలు పూర్తిగా దెబ్బ తిన్న కారణంగా రైతులు చాలా నిరుత్సాహంతో ఉన్నారని వెంటనే అధికారులు స్పందించి సర్వే చేయించి పంట నష్టపరిహారాన్ని ఇవ్వాలని అన్నారు. చాలా ప్రాంతాల్లో పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లు కూలిపోవడం చేత నిరాశ్రయులు అయినారని వెంటనే పూర్తిగా ఇల్లు కూలిన వారికి ప్రభుత్వం ఇల్లు కట్టించాలని తాత్కాలిక నష్టపరిహారాన్ని కల్పించాలని అన్నారు. గ్రామాలలో ఇప్పటికే నీటిమయం అయిపోయిన కారణంగా అంటువ్యాధులు ప్రబలించే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు తగు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలపై దృష్టి పెట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యం దృష్టిలో పెట్టుకొని కేంద్ర బృందాన్ని రాష్ట్రానికి పంపించి నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారాన్ని అందించాలని కోరారు.

## రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం



**ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

భారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపునకు గురై నష్ట పోయిన రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బోధన్ నియోజకవర్గంలోని నవీపేట్, రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలాలలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బుధవారం రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తో కలిసి పర్యటించారు. ఎడపల్లి మండలంలోని అలీ సాగర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదల కొనసాగుతుండడంతో సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి విడుదలతో రైతులు పండించిన పంటలకు ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం రెంజల్, నవీపేట్, బోధన్ మండలాలలో పర్యటించారు. బోధన్ మండలంలోని హంగర్గ గ్రామంలో రైతులతో మాట్లాడారు. సోయాబీన్ పంట మరికొన్ని రోజుల్లో చేతికి రానున్న తరుణంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో శ్రీరాం సాగర్ బ్యాక్ వాటర్ తో పంటలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అధైర్య పడవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీరా, గోదావరి నదుల పరివాహక ప్రాంతాల గ్రామాలలో అకాల వర్షాలకు తీవ్రంగా పంటలు నీట మునగడం చాలా బాధాకరమన్నారు. హంగర్గ గ్రామంలో సుమారు 750ఎకరాల సోయా, వరి, పత్తి, పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. చుట్టూ పక్కల గ్రామాలలో కూడా ఎక్కడ ఎంత పంట నష్టం జరిగిందో సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ, అధికారులు సర్వే చేపట్టి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం తరుపున పంట నష్ట పోయిన రైతులకు తగిన న్యాయం చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఎస్సారెస్పీ ఔట్ ఫ్లోను మూడున్నర లక్షల నుండి నాలుగు లక్షల వరకు పెంచాలని సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కార్యదర్శి కి విజ్ఞప్తి చేశారు. నిజాం సాగర్ ప్రాజెక్టు నుండి దిగువకు నీటి విడుదలను ఆపి వేయాలని సూచించినట్లు తెలిపారు. దీంతో పంట నివారణ నష్టాన్ని తగ్గించొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, తహసీల్దార్ విఠల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు పాషా, అధికారులు, నాయకులు ఉన్నారు.

## ముస్లిం మైనారిటీల 4 శాతం రిజర్వేషన్ రద్దు చేసే కుట్ర జరుగుతుంది

**దీనిని రద్దు చేయడం ప్రధాని మోడీ, అమిత్ షా తరం కాదు**

**ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది**




**ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీఫ్ షబ్బీర్ అన్నారు. నగర పర్యటనలో భాగంగా ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ పట్టణంలోని కొజ్జా కాలనీ ప్రైమ్ స్కూల్లో మైనార్టీ 4% రిజర్వేషన్ ఛాంపియన్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం 4% సాధించి 30 సంవత్సరాల సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. తెలంగాణలో అమలవుతున్న ముస్లింలకు మైనార్టీలకు 4% రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఇది రద్దు చేయడం ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సాధ్యం కాదని అన్నారు. ముస్లిం రిజర్వేషన్లను కేంద్రం రద్దు చేస్తుందని షా చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ముస్లింలకు 4% రిజర్వేషన్ కోసం ఎంతో కష్టపడి పోరాడి తీసుకొచ్చానని అన్నారు. ఇప్పటికి కోర్టుల చుట్టూ తిరుగుతూ పోరాడుతూనే ఉన్నానన్నారు. 4% రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. అంతేకాకుండా ముస్లిం రిజర్వేషన్లు ప్రవేశపెట్టామని, వాటిని కాపాడుకోవడం మా బాధ్యత అని షబ్బీర్ అలీ అన్నారు. అదేవిధంగా మైనార్టీ పాఠశాలలకు, నివాస భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసి ముస్లిం మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తోందన్నారు. ఈ రిజర్వేషన్ ద్వారా ముస్లిం మైనార్టీ యువకులు ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారని అన్నారు. ఈ శుభ సందర్భంగా నాకెంతో సంతోషంగా ఉందని రిజర్వేషన్ సాధించి 30 సంవత్సరాలు అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కేశ వేణు, గడుగు గంగాధర్, నరాల రత్నాకర్, జావిద్ అక్రమ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలి



**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా నివాసాలు కూలిపోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందజేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నగరంలో పలు చోట్ల ఇళ్ళు కూలిపోవడంతో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా కోటగల్లిలో రెండు రోజుల క్రింద పసికంటి రాజేష్ ఇళ్ళు కూలిపోవ డంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆర్ డీ ఓ తో ఫోన్ లో మాట్లాడి ఇప్పటి వరకు నష్టపోయిన బాధిత కుటుంబాల సంఖ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం వరకు నివేదిక ఇవ్వాలన్నారు. నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు ఇటీవల కురుసరున్న భారీ వర్షాల కారణంగా నగరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరంలో శిథిల అవస్థలో ఉన్న ఇళ్లపై దృష్టి పెట్టాలని ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు యుద్ధప్రాతిపదకన ఇళ్ళ నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేసారు. నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే బాధిత కుటుంబాలకు, అర్హులైన ప్రజలకు మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం కింద రావాల్సిన ఆర్థిక సహాయం త్వరగా అందేలా చూస్తానని, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తన వంతు ఆర్థిక సహాయం చేసి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు పల్నాటి కార్తీక్, అంత రెడ్డి హరీష్ రెడ్డి, భాను, సురేష్, సుగంధం హరీష్, భాస్కర్, మఠం పవన్, ముందడ పవన్, మరవర్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం వాటిల్లకుండా ఇరిగేషన్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



వరదల కారణంగా దిగువ ప్రాంతాలకు వదిలే వరదనీటి వల్ల రైతుల పంటలకు నష్టం వాటిల్లకుండా ఇరిగేషన్ అధికా రులు తగు జాగ్రత్తలు తీసుకో వాలని మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, చెరువులు, కుంటలను,ఆయన పరిశీలించారు.ముందుగా కుర్నాపల్లి శివారులోని బాలమ్మవాగు దగ్గరలో లెవెల్ వంతెన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.మల్కాపూర్ వద్ద అమృత ధార చెరువును పరిశీలించారు. అనంతరం ఎడపల్లి మండలంలోని అలీసాగర్ జలాశయాన్ని పరిశీలించారు. అలీసాగర్ రెండు గేట్ల ద్వారా నీటిని విడుదల చేయడంతో దిగువన ఉన్న పంటలు వరదనీటితో ముంపుకు గురవుతున్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే అలీసాగర్ రిజర్వాయర్ ఒక గేటును మూసి వేయించారు.అలీసాగర్ రిజర్వాయర్ ను పరిశీలించి నీటి లెవెల్ ను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాల కారణంగా దెబ్బతిన్న కాలువల సైడ్ వాల్స్ తక్షణమే మరమ్మతులు చేస్తామన్నారు. ఎడపల్లి పులిచెరువు మరమ్మతులకు అధికారులను పంపి అంచనాలు వేయిస్తామన్నారు.ఎడపల్లి, జైతాపూర్ గ్రామ రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు.వర్షాలతో చెరువుల కుంటలో నిండాయని తగినంత సాగునీరు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు అధైర్య పడవద్దని,ఇబ్రహీంపూర్ శివారుకు పంట పొలాల వద్దకు రాకపోకలు సాగించేందుకు వాగు వద్ద వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకారాల సంఘం అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, తహసీల్దార్ ధన్వాల్, మండల అధ్యక్షులు పులిశ్రీనివాస్, నాయకులు బిల్లరామ్మోహన్, నారాయణ చౌదరి,కృష్ణారావు, లింగం, ఎల్లయ్యయాదవ్, భాస్కర్ రెడ్డి, శంకర్, మోహన్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.





## నా హయాంలో కేశవపురం కొత్త బ్రిడ్జిని తప్పకుండా నిర్మిస్తా



### గత ప్రభుత్వ దద్దమ్మ పాలకులు చెయ్యలేని పనిని నేను చేస్తానని హామీ

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతిది(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గంలో గత పాలకులు ఎమ్మెల్యే ఇసుక మీద డబ్బులు సంపాదించడమే తప్ప మరేమీ చేయలేదు..... సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి . అందువలన తుంగతుర్తి మండలం లోని వెలుగు పల్లి కేశవపురం గ్రామాల మధ్యహోరుద్రమ్మ చెరువు వాగు పొంగి పొర్లుతున్నది అని అక్కడికి వెళ్లి ఈ వాగుహోవలన రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కావున తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ గ్రామాలలోని పరిస్థితులను పరిశీలించే దిశగా వెలుగు పల్లికి రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ వాగు పైన కొత్త బ్రిడ్జిని కచ్చితంగా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కేశవపురంలోని సుమారుగా 1500 మంది ప్రజల అన్ని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. గత ప్రభుత్వ స్థానిక మంత్రి ఎమ్మెల్యేలు కలిసి ఇసుక దందా చేసి డబ్బులు సంపాదించడం తప్ప ప్రజల స్థితిగతులను పట్టించుకున్న పాపాన పోలేదు. పది సంవత్సరాలు పరిపాలించిన నాయకులు ఏ ఒక్క బ్రిడ్జిని నిర్మించలేదని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డిసిసిబి , డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటిహొసైదులు , ఏఐసిసి మెంబర్ గుడిపాటి నర్సయ్య , తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రావు తదితర నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను ప్రతిష్టించండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి





### ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలు రూపా మిట్టల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరు వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజించడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించాలని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలు రూపా మిట్టల్ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలో గల రావోజి సంఘం పాఠశాలలో ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూపా మిట్టల్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక యుగంలో రసాయనాల, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక విగ్రహాల ద్వారా కాలుష్యం పెరిగిపోతుందని అన్నారు. దీంతో జీవకోటికి, పర్యావరణానికి ఎంతో నష్టం చేకూరుతుందన్నారు. దీనినీ నివారించడంలో ప్రధానంగా విద్యార్థుల నుంచి అవగాహన కలిగి ఉండడం చాలా అవసరం అన్నారు. ఈ విషయాన్ని సమాజానికి తెలియజేయడంలో విద్యార్థులు ముందు వరుసలో నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందేశం భావితరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కవిత అగర్వాల్, వైష్ణవి సుబేదార్, సాక్షి బన్సల్, జయశ్రీ, సప్న అగ్రేజ, వైష్ణవి రాచకొండ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొదటి పుట్టినరోజు వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో జైహింద్ ఫంక్షన్ హాల్ లో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ల కార్తీక్ గౌడ్ అల్లుడు సుర్వి కుమార్ గౌడ్- అనిత దంపతుల కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నరుడుని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్ పహాడ్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ చోరీ





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పాఠశాలలకు సెలవులు ఉన్న మూడురోజుల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి ఓ కంప్యూటర్‌ను చోరీకి పాల్పడిన ఘటన ఎడపల్లి మండలం మంగల్పాహాడ్ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. మంగళ్పాహాడ్ హైస్కూల్ గ్రామశివారులో ఉండడంతో దొంగలు చోరీ చేసేందుకు పరిస్థితులు అనుకూలించాయి. గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలకు సెలవులు ఇచ్చారు.దీంతో దొంగలకు మార్గం సుగమమైంది.పాఠశాల గేటు తాళాలు, కంప్యూటర్ గది తాళాలు పగలగొట్టి కంప్యూటర్ గదిలోకి చొరబడి 5కంప్యూటర్లలో నుండి సుమారు 40 వేల రూపాయల విలువగల ఓ కంప్యూటర్ ను ఎత్తుకెళ్లారు. బుధవారం పాఠశాలకు వచ్చిన సిబ్బందికి గది తాళాలు పగలగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి చూడగా చోరీ జరిగినట్లు నిర్ధారించారు.ఈవిషయమై పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ వెంకటేష్ ఎడపల్లి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. గతంలో సైతం దసరా సెలవుల్లో ఆకతాయిలు స్కూల్లో చొరబడి ఆట వస్తువులను దొంగిలించారని తెలిపారు.పాఠశాల గ్రామ శివారులో ఉండడంతో దొంగలు ఇలాంటి ఘటనలకు పాల్పడు తున్నారని వారు తెలిపారు.ఇకనైనా పోలీస్ శాఖ, గ్రామస్తులు దీనిపై దృష్టి సారించాలని వారు కోరారు.

## లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గౌడ సంఘం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ అంతటి స్వామి గౌడ్ కు ప్రమాదవశాత్తు రెండు కాళ్లు విరిగాయి. ఈ సందర్భంగా అతని కుటుంబానికి 36,227 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతా పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్, గీతా పనివారాల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య గౌడ్, కంఠ మహేశ్వర దేవాలయ మాజీ అధ్యక్షులు పాలకుర్ల సతీష్ గౌడ్, కొండ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఏసీపీ శ్రీనివాస్



### అన్ని మండపాల వద్ద హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీనంబర్స్ ఏర్పాటు

### మట్టి వినాయకుల ప్రతిమలు ప్రతిష్ఠించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు,మిలాద్ ఉన్ నబి వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, దీనికి ప్రజల సహకారం ఎంతో అవసరమని బోధన్ ఏసీపీ శ్రీనివాస్,సిఐ నరేష్ కుమార్ లు అన్నారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో వినాయక చవితి, మిలదున్ నబీ పండగ వేడుకలపై మండపాల నిర్వహకులతో, మత సంఘాల పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా హిందూ, ముస్లిం మత పెద్దల అభిప్రాయాలు, సలహాలు, సూచలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ... ఈనెల 7వ తేదీ నుంచి 11రోజులపాటు జరిగే వినాయక నవరాత్రి వేడుకలు, ఈనెల 17వ తేదీన జరిగే మిలా ఉన్ నబి వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒకే నెలలో వినాయక చవితి పండగ, మిలా ఉన్ నబి వేడుకలు ఉన్నందున ప్రజలు, వినాయక చవితి నిర్వాహకులు పోలీసులు సూచించిన సూచనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న పెద్దలు తమ తమ కాలనీలలో యువతతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.అంతేకాకుండా ప్రతీ మండపాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలని,మండపాల వద్ద నిర్వాహకులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. పెద్దపెద్ద విగ్రహాలు ప్రతిష్టించే బదులు 10 ఫీట్ల కంటే తక్కువగా ఉన్న విగ్రహాలను ప్రతిష్టించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోధన్ సిఐ నరేష్ కుమార్, ఎస్సై వంశీకృష్ణ రెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల మండపాల నిర్వాహకులు,యువకులు ముస్లిం మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పిచ్చి నా మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎండి నహీమ్ షరీఫ్,ఎండి రహీం షరీష్ తల్లిగారు మొహమ్మద్ రహీమ తున్నిసా బేగం రాత్రి మృతిచెందగా,నేడు వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అంత్యక్రియల్లో భాగంగా మసీదులో ముస్లిం మత పెద్దల సమక్షంలో ప్రార్థన సమయంలో పాల్గొని అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి,వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,నాయకులు పాశం కృష్ణ,వడ్డెపల్లి రాములు సాగర్,రాసాల వెంకటేష్, ఉప్పల శ్రీను,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,గ్రామస్తులు, ముస్లిం మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు దేవాదాయ శాఖ ఉద్యోగుల బాసట



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అన్ని కోల్పోయిన బాధితులకు దేవా దేవాదాయశాఖ ఉద్యోగులు, అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది వారు సేకరించిన వస్తువులు ,ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేసినారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా గొట్టముక్కల



టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని

పాతర్లపాడు గ్రామానికి చెందిన గొట్టముక్కల వెంకటేశ్వర్లు ప్రస్తుతం పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేయుచున్నారు. ఆయన నేడు ప్రకటించిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు దక్కించుకున్నారు.

# మేడారంలో అరణ్య రోదన..

(మొదటి పేజీ తరువాయి)..

క్లైమటాలజీ వాళ్ళతో సంప్రదింపులు చేస్తున్నారు. మెట్రో లాజికల్ డేటా వచ్చిన తర్వాత అధ్యయనం చేసేందుకు సిద్ధం అవుతున్నారు.

### టోర్నడో తరహాలో

అడవిలో సృష్టించిన ప్రళయం అటవీ శాఖ అధికారులను షాక్ కు గురిచేసింది. కొద్దిమొత్తంలో జరిగిందని భావించిన నేపథ్యంలో డ్రోన్లతో పరిశీలిస్తే వందలాది ఎకరాల్లో వేలాది మొక్కలు నేలకొరిగాయి. అమెరికా, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఈస్టన్ చైనా, జపాన్, అర్జెంటీనా లాంటి దేశాల్లో టోర్నడో లు వస్తాయని, ఇక్కడ అలాంటి ఛాన్స్ లేదని అధికారులు



చెబుతున్నారు. అయితే మనదేశంలో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి ప్రాంతాల్లో సుడిగాలులు చుట్టుముట్టి అతలాకుతలం చేస్తాయని పేర్కొంటూ తొలిసారి ఇక్కడ వచ్చిందని చెబుతున్నారు. వర్షానికి తోడుగా మబ్బు, పెద్ద గాలి దగ్గరగా రావడంతో సుడిగాలిగా మారి ప్రళయం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### నష్టం లెక్కల్లో అధికారులు..

అడవిలో జరిగిన బీభత్సంతో జరిగిన నష్టం అంచనాకు అధికారులు రంగం సిద్ధం చేశారు. నాలుగు రోజుల పాటు అధికారులు అడవిలో తిరిగి నేలకొరిగిన ప్రతి మొక్కను పరిశీలిస్తారని డిఎఫ్ఓ రాహుల్ జాదవ్ తెలిపారు. సిబ్బందిని ఇప్పటికే రెడీ చేశామని, లెక్కల తర్వాత నష్టం అంచనాతో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు. ఏడాది మొక్కలతో పాటుగా 70 ఏళ్ల వయసు ఉన్న మొక్కలు కూడా వేర్లతో సహా నేలకొరిగాయని చెప్పారు. ఇదే సుడిగాలి కనుక మేడారం గ్రామాన్ని చుట్టుముడితే పెను ప్రమాదం సంభవించేదని, సమ్మక్క -సారలమ్మ దయతో ప్రమాదం తప్పిందని డిఎఫ్ఓ రాహుల్ జాదవ్ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత..

### పేదల పాలిట పెన్నిధి - ముఖ్య మంత్రి సహాయ నిధి బండి రమేష్, జీవి ఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి నివాసి తహేజీం వైఫ్ /ఆఫ్ సయ్యద్ గౌస్ పాషా అనారోగ్యంతో సన్ షైన్ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. చికిత్స అనంతరం కూకట్పల్లి కార్యాలయానికి వచ్చి సంప్రదించగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించడం జరిగింది. వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.60,000లు మంజూరు అయినవి. మంజూరు అయిన చెక్కును కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, శ్రీకాంత్ పటేల్ , శివా చౌదరి, బచ్చుమల్లి , అరుణ్, అస్లాం, రజిత, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీలోని వరద నీటి సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గురు గోవింద్ సింగ్ కాలనీ లో వరద నీరు ఇండ్లలోకి వచ్చి కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురు గోవింద్ సింగ్ కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించడం జరిగింది. కాలనీ వెనుక వైపు పొంగుతున్న వరద నీరును జి.ఎచ్.ఎం.సి సిబ్బంది మరియు జేసిబి యంత్రంతో దారి మళ్లించి ఓపెన్ నాలలోకి వెళ్లే విధంగా సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా వరద నీరు రావడంతో కాలనీ ప్రజలు ఆందోళన పడ్డారని, ఇప్పుడు వరద నీరు వచ్చినా గాని అవి నాలాలో నుంచి వెళ్లిపోయే విధంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఇండ్లలోకి వరద నీరు రావడంతో చేపలు పాములు మొదలగు విష సర్పాలు వచ్చి కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దీనికి శాశ్వత పరిష్కారంగా కాలనీ కి వెనుక వైపు ఓపెన్ నాలా మరియు ప్రహరీ గోడ నిర్మిస్తే ఇండ్లలోకి నీరు రాకుండా ఉంటుంది కాబట్టి సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ .భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, సంగమేష్, రాజు గౌడ్, ఇంతియాజ్, ప్రభాకర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణి

### ఎమ్మెల్యే కృష్ణా రావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్, రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ వారు ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులు పంపిణి కార్యక్రమం లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి తన చేతులమీదుగా నిత్యావసర సరుకులు పంపిణి చేసారు. అనంతరం చరబండ రాజు కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సీనియర్ సిటిజెన్ ఫోరమ్ అధ్యక్షులు రామచంద్రయ్య, ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణజ్యోతి స్థానిక బీఆర్ ఎస్ పార్టీ నాయకుల పాల్గొనడం జరిగింది.

## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది..

### సిపం ఆర్ ఎఫ్ -ఎల్ ఓ సి చెక్కును అందజేసిన జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



వివేకానంద నగర్ డివిజన్ రీక్షపుల్లర్ కాలనీ బస్తికి చెందిన ఎస్.శరత్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించి సి ఏం ఆర్ ఎఫ్ - ఎల్ ఓ సి ద్వారా మంజూరైన 75,000/- డెభై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ ఎఫ్‌బిఎల్ ఓ సి మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక బాష్పక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద బాధిత కుటుంబాలకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూత

- పేదలకు సహాయం చేయడంలో ఆత్మసంతృప్తి ఉంది
- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:

ఆపదలో ఉండి, సహాయం కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు ఎప్పుడైనా సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో సవారు లచ్చమ్మ గుడి అభివృద్ధికి రూ.30 వేల రూపాయలను విరాళముగా అందజేసి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తాను రాయపర్తి మండలం మైలారం గ్రామ వాసిగా తాను సంపాదించిన ఆస్తిలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు విరాళాలను ఇస్తూ, పేదవారి కష్టాలలో పాలుపంచుకుంటూ, తన వంతు ఆర్థిక సహాయంతో పాటు, నిత్యావసర వస్తువులను, వారికి కావలసిన సేవలను తన స్వచ్ఛంద సంస్థ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. తాను సంపాదించిన ఆదాయంను సేవా కార్యక్రమాలలో వినియోగించడం తనకు సంతోషాన్ని, ఆత్మ సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా రాయపర్తి మండలం రాగన్నగూడెం, తిరుమలాయపల్లి, వర్ధన్నపేట గ్రామాలలో బాధిత కుటుంబాల సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబాలకు ఒక కింట బియ్యం, నూనె, నిత్యవసర సరుకులను అందించారు. అనంతరం తిరుమలాయపల్లి గ్రామంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు, పాఠశాలకు కావలసిన అవసరాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు, పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, నేనున్నానంటూ భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి కోల సంపత్, గోవర్ధన్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, నాయకులు ముద్ర బోయిన వెంకన్న, గ్రామస్తులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## బరువుకు తగ్గ ఎత్తులేని పిల్లలకు ఆకలి పరీక్ష

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



పోషణ మహా సెప్టెంబర్ 2024 సందర్భంగా బుధవారం ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి వరంగల్ నగరంలోని రజకవాడ, బీరన్నకుంట అంగన్వాడీ కేంద్రాలలో పర్యటించి, మాట్లాడుతూ... బరువుకు తగ్గ ఎత్తు లేని (సివియర్లీ అక్యూర్ మాల్ న్యూట్రిషన్) అన్విక్, విక్రం పిల్లలకు ఆకలి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు పిల్లలు కూడా ఆకలి పరీక్షల్లో పాస్ అవడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు 0 నుంచి ఐదు సంవత్సరాల వయసు ఉన్న పిల్లలను మీ దగ్గరలోని అంగన్వాడీ కేంద్రాలలో బరువులు తీయించాలనీ సూచించారు. ఈ పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే బాలమృతము, బాలామృతం ప్లస్, మంచి పౌష్టికాహారము ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాధ, ఆశ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## నియోజక వర్గంలోని పలు సమస్యలుపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మేడ్చల్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గౌతమ్ కి కూకట్‌పల్లి నియోజక వర్గంలోని పలు సమస్యలు పై బస్తి దవాఖానాలు కొరకు, కూకట్ పల్లి నియోజకవర్గంలోని పేద ప్రజల ఇళ్లకు జారీ చేసిన నోటీసు లను ఉప సంహారించు కోవాలి వినతి టి. ఎస్ హౌసింగ్ బోర్డు నుంచి స్థలము హ్యాండ్ ఓవర్ చేసుకొని హై స్కూల్ కోసం కేటాయింపు కొరకు అల్లాపూర్ సర్వే నెంబర్ 18 లోని ప్రభుత్వ స్థలము జిల్లా పరిషత్ హై స్కూల్ కోసము కేటాయింపు కొరకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో కార్పొరేటర్లు ముద్దం నరసింహా యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సభిహా గౌసుద్దీన్, జూపల్లి సత్యనారాయణ, మందాడి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు తెగించి ప్రజలను రక్షించిన మహేష్

### అభినందించి అవార్డు అందజేసిన ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్





టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

వరద ప్రవాహం లెక్కచేయకుండా సాహసోపేతంగా ఓ వ్యక్తిని కాపాడడం అభినందనీయం తన వాళ్లకు ఏమైనా ఇతరుల సాయం తీసుకొని పనులు చేసుకుంటారు కానీ ప్రజలకు కష్టం వస్తే మాత్రం క్షణం ఆలోచించకుండా ముందుండే వారే పోలీసులు జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.. మెదక్ జిల్లా టెక్మాల్ పోలీస్ స్టేషన్ పరిది గుండు వాగులో చోటుచేసుకున్న విషయం అతడిని జిల్లా క్విక్ రెస్పాన్స్ టీం కాపాడటం విదితమే అని అట్టి టీం సభ్యులను ఈ రోజు జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించి వారికి క్యాస్ రివార్డ్ అందించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ మాట్లాడుతూ.. ధైర్య సాహసాలతో ప్రాణాలకు తెగించి వరద ప్రవాహం లెక్కచేయకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి జిల్లా క్విక్ రెస్పాన్స్ టీం సాహసోపేతంగా ఓ వ్యక్తిని కాపాడడం అభినందనియమని 24 గంటలు ప్రజల సంరక్షణే ధ్యేయంగా పని చేసే వ్యవస్థ పోలీస్. తన వాళ్లకు ఏమైనా ఇతరుల సాయం తీసుకొని పనులు చేసుకుంటారు కానీ ప్రజలకు కష్టం వస్తే మాత్రం క్షణం ఆలోచించకుండా ముందుండే వారే పోలీసులని దండెత్తి శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనికులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసాను ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులని ఈ సంఘటన రుజువు చేసిందని ఈ సందర్భంగా అన్నారు. పోలీస్ శాఖ అత్యంత బాధ్యతాయుతమైన వ్యవస్థ అని, విధుల పట్ల అంకితభావం గా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అలాగే సామాజిక మాధ్యమం అయిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వేదికగా మెదక్ జిల్లా పోలీస్ హెూమ్ గార్డ్ మహేష్ గారిని జిల్లా క్విక్ రెస్పాన్స్ టీం సభ్యులను తెలంగాణ రాష్ట్ర గౌరవ డిజిపి శ్రీ జితేందర్ ఐపీఎస్, ఏ.డి.జి శ్రీ మహేష్ భగవత్ ఐపీఎస్ అభినందించినారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి.అడ్మిన్ శ్రీ.ఎస్.మహేందర్ ,జిల్లా సాయుధ ధల డిఎస్పీ శ్ రంగ నాయక్ , ఆర్.ఐ శ్రీ.శైలేందర్ ,ఎస్బీ సిఐ శ్రీ. సందీప్ రెడ్డి,ఏ. ఆర్. ఎస్.ఐ మహిపాల్ , జిల్లా క్విక్ రెస్పాన్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
05-09-2024


## టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందన..



**మురుగునీటితో దోమల బెడద ఉందని ఆరోపణలు**

**కాలనీని సందర్శించిన వైద్యసిబ్బంది..**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి


మురుగునీటితో దోమల బెడద ఉందని ఆరోపణలు
టైమ్స్ ఆఫ్ వార్త
WEDNESDAY Page 5 04 Sep 2024
https://epaper.timesofvartha.com/clip/26544

టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రికలో బుధవారం 'మురుగునీటితో దోమల బెడద ఉందని ఆరోపణలు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి వైద్యసిబ్బంది స్పందించారు. ఎడపల్లి మండలంలోని జానకంపెట్ గ్రామంలో ఒకటవ వార్డులో నూతనంగా వెలిసిన కాలనీలో విషజ్వరాలు విజృంభిస్తున్నయని కథనం వచ్చిన నేపథ్యంలో వైద్యాధికారులు అప్రమత్తం అయ్యారు. ఈమేరకు బుధవారం మండల వైద్యాధికారి షాహిస్తా ఫిర్దౌస్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టి జ్వరపరీక్షలు నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి మందులను పంపిణీ చేశారు. అయితే కాలనీలో విషజ్వరాలు ప్రభలేందుకు కారణమైన పాడుబడ్డ బావిని పరిశీలించారు. బావిలో గ్రామంలోని చెత్తను వేయడాన్ని, కాలనీలో రోడ్లపై నీరు నిలిచిన వైనంపై ఆగ్రహించి పంచాయతీ సిబ్బంది సమాచారం అందించారు. దీంతో ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి, సెక్రటరీ ప్రేమదాస్ అక్కడకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. విషజ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే వెంటనే భావిలోని నీటిని నిల్వ లేకుండా చూడాలని, బావిలో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. ప్రజలు సైతం పారిశుద్ధ్య%శీ%పై దృష్టి సారించాలని అన్నారు. ఈమేరకు ఎంపీఓ, సెక్రటరీ రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు.

## అంగన్‌వాడీ సెంటర్లలో పోషణ మాసోత్సవాలు

**నిర్వహించిన అంగన్వాడి టీచర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాలను ఆయా అంగన్‌వాడీ సెంటర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని పిట్లంబేస్, వడ్డెర కాలనీల్లోని అంగన్‌వాడీ సెంటర్లలో ఐసీడీఎస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు సంబంధిత శాఖ అధికారిణి నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు స్మరణ, రేణుక, పోచమ్మ, మమత, లక్ష్మి, శివరాణి, కవిత తదితరులు పౌష్టికాహారంపై మినిట్స్, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, బెల్లం, పాలు, గుడ్లు, చేపలు, మాంసం ప్రతిరోజూ తినే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా పిట్లంబేస్ అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్లు రేణుక, స్మరణ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నాగమణి మాట్లాడుతూ... చైల్డ్ మ్యారేజ్, వరకట్న వేధింపులు, గృహహింస, సఖి సేవల గురించి వివరించారు. బాలికలకు అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెంబర్లు 181,1098,100 అత్యవసరంలో ఉపయోగించుకోవాలని సూచించారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా .తల్లులందరికీ సరైన పోషకాహారం, సమతుల ఆహారం, చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవాలని జాగ్రత్తలను తెలియజేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లల పెరుగుదల కుంటు పడితే జరిగే అనర్థాలు, తీవ్ర లోప పోషణకు సంబంధించి వివరాలను గర్భిణిలు, బాలింతలు, మహిళలకు తెలిపారు. మెంటల్ హెల్త్ ప్రోగ్రాం సోషల్ వర్కర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం ద్వారా మానసిక సమస్యలు ఉంటే14416 టోల్ ఫ్రీ కి కాల్ చేసి కౌన్సిలింగ్ సేవలు కూడా పొందవచ్చనక్నారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, మహిళలు పౌష్టికాహారం తీసుకుంటామని... అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

# వరద బాధితులకు బీఆర్ఎస్ విరాళం

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఖమ్మం, మహబూబాబాద్ వరద బాధితుల కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక నెల జీతం విరాళంగా ఇస్తున్నట్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రకటించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో అమరనాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో పర్యావరణ హితం కోసం చేపట్టిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట కౌన్సిలర్లు కూడా ఒక నెల జీతం ఇవ్వాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. రేపు(శుక్రవారం) ఉదయం క్యాంప్ కార్యాలయం నుంచి దాతల సహాయంతో నిత్యావసర వస్తువులు, బట్టలు సుమారు 5, 6 లారీల్లో పంపించనున్నట్టు తెలిపారు. ఖమ్మంలో పర్యటిస్తున్నప్పుడు వారి ఇండ్లను చూస్తుంటే కన్నీళ్లు ఆగలేదని, కట్టుకున్న బట్టలు తప్ప ఏమీ మిగలలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల నుంచి వారికి కరెంటు లేదని, తాగడానికి నీరు కూడా లేవన్నారు. ఇలాంటి సమయంలోనే మనిషికి మనిషి సహాయం చేయాలని, ఐఎంఏ వైద్యులు లక్ష రూపాయలు అందించారని, ఇతరులు కూడా సహాయం అందించాలని కోరారు. అమర్‌నాథ్ సేవా సమితి సేవలు దేశవ్యాప్తంగా వెళ్లాయని, వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా నన్నారు. ప్రకృతి కోసం మట్టి వినాయకులు పంచుతున్నారని, ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడాలని కోరారు. ప్రకృతిని ప్రేమిద్దాం, మట్టి వినాయకులను పూజిద్దాం అని అన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని, ఆపదలో ఉన్న వారికి సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందాలి

(మొదటి పేజీ తరువాయి)..



వర్తిస్తుందన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు. పెండింగ్ లో ఉన్న రోడ్లు, భవనాలను పూర్తిచేయాలన్నారు. మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ ప్రభుత్వ హాస్పిటల్ ను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు లేకుండా చూడాలని, నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, రోగులను ప్రవేట్ హాస్పిటల్ పంపించే ప్రయత్నాలు చేయవద్దన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య సౌకర్యాలు కల్పించాలని, పాఠశాలల విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించి విద్యార్థులకు విద్యను ప్రోత్సహించాలన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ కొనసాగాలని, పెండింగ్ భవనాలు రోడ్లు పూర్తి చేయాలన్నారు. రుణమాఫీపై స్పష్టమైన విధానాన్ని రైతులకు వివరించాలన్నారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భూ సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కార దిశగా ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రిగారు ,శాసనసభ్యులు, అధికారులు ఇచ్చిన సూచనలు తూచా తప్పకుండా పాటిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ధరణి పెండింగ్ కేసుల పరిష్కారం దిశగా రోజువారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు

(మొదటి పేజీ తరువాయి)..




యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థికశాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. బుధవారం ఉదయం ఆయన సచివాలయంలో విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వరద ముంపు ప్రాంతాల్లో జరిగిన నష్టం, వాటి పునరుద్ధరణ పనులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది సాహసోపేతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో భద్రతా చర్యల విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. నష్టం అంచనాలను స్పష్టంగా నమోదు చేసి, త్వరగా నివేదిక ఇవ్వాలని కోరారు.

# ప్రకృతి వైద్య సేవకుడు మానేగాళ్ల రాజు మృతి చాలా బాధాకరం

**అతడు ప్రజలకు చేసిన సేవలు మరువలేని.**

**అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్





మెదక్ జిల్లా రామయంపేట్ మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మానెగల రాముల పెద్ద కుమారుడు రాజు ఆరోగ్య సమస్యలతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న స్థానిక మాజీ ఎమ్మెల్యే పద్మదేవందర్ రెడ్డి. ఆయన అంత్యక్రియలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృత్యుడు మానేగళ్ళ రాజు కొన్ని సంవత్సరాల నుండి స్థానికంగా రామయంపేట్ లో ఉంటూ ప్రజలకు ప్రకృతి వైద్య సేవలు అందించేవాడు. అందరి ఆదరాభిమానాలు పొందిన వ్యక్తి ఇతనికి ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు భార్య ఉన్నారు అనుకోకుండా ఆరోగ్య సమస్యలతో చనిపోవడంతో స్థానిక గ్రామమైన ఝాన్సీ లింగాపూర్ లో విషాదశాలు అలుముకున్నాయి.

## వర్ధన్నపేట బీజేపీ పట్టణ అధ్యక్షులుగా పెద్దూరి రాజ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులుగా పెద్దూరి రాజ్ కుమార్ ను నియమించినట్లుగా వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ నియామక పత్రాలను అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్యే తక్కలపల్లి రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, సహకరించిన పెద్దలందరికీ, నా తోటి పట్టణ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉంటూ, పార్టీ నిర్మాణానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన డిఎల్పీఓ వేదవతి



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ఇటీవల కాలంలో భారీగా కురుస్తున్న వర్షాలకు వచ్చిన వరదలతో ఇల్లందలో పలు కాలనీలలో ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. బుధవారం డిఎల్పీఓ వేదవతి ఇల్లంద గ్రామంలో పలు కాలనీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ఇల్లంద గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి గ్రామంలోని 11వ వార్డులో అంతర్గత సిసి రోడ్డు పక్కన సైడ్ కాలువ లేకపోవడంతో వరదనీరు ఇండ్లలోకి చేరుతుందని, కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, పిచ్చి మొక్కలను తొలగించాలని వరంగల్ డివిజనల్ పంచాయతీ అధికారి వేదవతి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో ధనలక్ష్మి, కార్యదర్శి రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066